AIDS info net    www.aidsinfonet.org

# ఇతర వైద్య విధానాలు

ALTERNATIVE AND COMPLEMENTARY THERAPIES    Fact Sheet No. - 513

**ఇతర వైద్య పద్దతులు :**

అలోపతి వైద్య విధానం కాకుండా జబ్బును నయం చేయుటకు ఉపయోగించే ఇతర వైద్య విధానాలు చాలా రకాలు వాడుకలో ఉన్నాయి. అవి ఏమనగా

1. పూర్వపు వైద్య పద్ధతులలో ఆయుర్వేదము అన్నిటి కన్నా ముఖ్యమైనది. (702 పత్రం చూడండి మరియు చైనీస్ వైద్యం పద్దతి మరొక విధానం.
2. ప్రకృతి వైద్యం, శరీర మాసాజు మరియు యోగా.
3. హోమియోపతి వైద్యం, మూలికలతో చేసే వైద్యం (704 పత్రం చూడండి)
4. మానసిక శక్తిని పెంపొందించే వైద్య పద్ధతులలో రేక్కీ మరియు మెడిటేషను (రాజయోగ)
5. ఆహార పద్ధతులను ఉపయోగించి చేసే పద్ధతిలో పౌష్టిక ఆహారం, మినిరల్స్ మరియు విటమిన్సు ను శరీరానికి అందించి శరీరంను బలపరుస్తారు.

కొంతమంది వైద్యులు అలోపతి వైద్యంతో పాటుగా ఇతర ఆయుర్వేద లేదా మానసిక వైద్య పద్ధతులను ఉపయోగిస్తారు. వారు ఇతర మానసిక వైద్యం పద్ధతుల వలన రోగి యొక్క మానసిక శక్తి బలపడి అనారోగ్యాన్ని ఎదిరించే శక్తి పొందుతారని మరియు ఆంటీరిట్రొవైరల్ మందుల వలన శరీరంలో కలిగే ఇతర ప్రభావాలను తగ్గిస్తాయి అని నమ్ముతారు.

కొందరు ఈ ఇతర వైద్య పద్దతులను నమ్మరు. ఎందుకంటే వీటి పనితీరుపైన మరియు ప్రభావాల మీద పెద్దగా పరిశోధనలు నిర్వహించలేదు. కనుక ఆ వైద్యవిధానాల ప్రభావం ఎంతవరకు ఆరోగ్యాన్ని మెరుగు పరుస్తుందో ఖచ్చితంగా తెలియదు.

**ఎంత మంది ప్రజలు ఈ ఇతర వైద్య విధానాలను ఉపయోగిస్తారు:**

ఈ అనేక ఇతర వైద్య విధానాలు చాలా ప్రాముఖ్యత పొందినవి. దాదాపు 70% హెచ్.ఐ.వి రోగులు ఈ ఇతర వైద్యాలను ఉపయోగిస్తారు. చాలామంది ఈ విధానాలను చాలా ఎక్కువగా ఉపయోగిస్తారు. ఆక్యుపంచర్ వైద్య విధానంను ఇన్సూరెన్స్ కంపెనీలు కూడా వరిస్తాయి.

**ఇతర వైద్య పద్ధతులు ఎంతవరకూ మంచివి?**

ఇతర పద్ధతులు కొన్ని సార్లు చాలా ప్రాదకరమైన ప్రభావాలు చూపుతాయి. ప్రకృతి వైద్యం వంటి పద్ధతులు ఎంత వరకూ మంచిదో గ్యారెంటీ ఉండదు. వైద్య మార్గదర్శక సూత్రాలు ఈ పద్ధతిలో ఇచ్చే పోషక ఆహార పదార్థాలను ఇతర మందులను అప్రూ చేయదు. ఆహార మరియు మందులను మంచి వాటిగా నిర్ధారించే సంస్థ ఈ ప్రకృతి వైద్యంలో తయారు చేసే మందులను గుర్తించదు కానీ అవి తయారుచేసే వ్యక్తులు తయారీ పద్ధతిలో అవసరమైన

జాగ్రత్తలు తప్పక పాటించాలి.

కొన్ని మూలిలు రక్తంలో ఆంటీరిట్రోవైరల్ మందుల తీవ్రతను తగిస్తాయి. ఇతర వైద్య పద్ధతులను అనుసరించేటప్పుడు జాగ్రత్తగా ఉండాలి. మీరు ఉపయోగిస్తున్న ఇతర వైద్యం గురించి మీ వైద్యుడకు తప్పక తెలియజేయాలి.

**ఈ ఇతర వైద్య పద్ధతులు ఎంతవరకూ పనిచేస్తాయి?**

ఈ ఇతర వైద్య విధానాలకు సంబంధించి ఎక్కువ పరిశోధనలు చేయలేదు కనుక వాటి గురించి అంతగా ఖచ్చితమైన సమాచారం తెలియదు.

**కానీ వాటిని ఉపయోగించే ముందు వాటి గురించి తెలుసుకోవాల్సిన విషయాలు:**

1. వైద్య విధానం ఎప్పుడు మరియు ఎలా కనుగొన్నారు.

2. అది పని చేసే విధానం?

3. ఆ ప్రత్యేక పద్ధతి మీద ఏవైనా పరిశోధనలు వున్నాయా?

4. ఆ వైద్యం చేసే వైద్యులకు వైద్య పద్ధతి మీద ఉన్న అవగాహణ, ట్రైనింగు, మరియు అందుకు సంబధించిన సర్టిఫికేట్లు ఉన్నవా అని తెలుసుకోవాలి.

5. ఆ వైద్యం మన ఆరోగ్యం మీద చూపే ఇతర చెడు ప్రభావాలు ఏవైనా ఉన్నాయా అందు వలన ఏదైనా ప్రమాదం ఉన్నదా అని తెలుసుకోవాలి?

కొన్ని సార్లు ఈ పైన సూచించిన సమాచారం మొత్తం దొరకక పోవచ్చును. మనం అడిగే ప్రశ్నలకు సమాధానాలు ఇచ్చుట ఇష్టపడరు.

అటువంటి సమయంలో ఏదైనా మోసం ఉందేమో చూసుకోవాలి.

**ఈ ఇతర వైద్య విధానాల మీద ఎక్కువ పరిశోధనలు ఎందువలన లేవు అంటే?**

ఈ వైద్య విధానాలు ప్రత్యేకించి ఒక జబ్బునకు వైద్యం చేయుటకు రూపొందించలేదు.

ఈ విధానాలు కొన్ని సార్లు శరీరం మొత్తాన్ని బలపరుస్తానికి ఉపయోగిస్తారు. వీటి వలన శరీరంలో జరిగే అనేక క్రియలు సమభావంగా, ఆరోగ్యంగా జరుగుతాయి. శరీర శక్తిని సమగ్రంగా వినియోగించు కుంటాయి. ఉదాహరణకి అక్యు పంచర్‌లో హెచ్.ఐ.వి రోగి శరీర శక్తిని అనుసరించి వైద్యం చేస్తారు కాని వారి యొక్క హెచ్.ఐ.వి పరిస్థితి ఆధారంగా వైద్యం చేయరు. ఇటువంటి వైద్యం హెచ్.ఐ.వి రోగి యొక్క ఆరోగ్య పరిస్థితిని మెరుగు పరుస్తుంది. కానీ వారి రోగాన్ని నయం చేయదు.

**ఈ ఇతర వైద్య పద్ధతులకు నిర్దేశించిన పద్ధతులు ఉండవు: అనేక రకాల మూలికలలో రకరకాల వైద్యం గుణాలు ఉంటాయి.**

ఆకుపంక్చర్ లాంటి వైద్యంలో నిర్దేశితమైన పద్ధతి లేదు. రోగి యొక్క శరీర లక్షణాలను బట్టి వైద్యం చేస్తారు. రోగికి అవసరమైన పద్ధతిలో వాటిని అమర్చుతారు. ఇటువంటి నిర్దేశించిన పద్ధతి లేని వైద్యంలో పరిశోధనలు చేయుట చాలా కష్టం.

ఇటువంటి వైద్య విధానంలో అతి సాధారణంగా తీసుకోవలసిన జాగ్రత్తల మీద కూడా పరిశోధనలు చెయ్యలేదు.

ఏవైనా క్రొత్త వైద్య విధానంను అమలులో పెట్టే ముందు అవి ఎంత వరకు ప్రజల ఆరోగ్యానికి భద్రత కలిగిస్తాయి అన్నది నిర్ధారించిన తరువాతే అమలులో పెడతారు. ఇటువంటి వైద్య విధానాలు చాలా కాలం నుండి వాడుకలో ఉన్నప్పటికి వైద్య నిర్దేసకాలను ఏర్పరిచే ఎఫ్.డి.ఏ అను అమెరికా సంస్థ ఆ వైద్యానికి సంబంధించిన జాగ్రత్తలు పైన పరిశోధన నిర్వహించి అది మంచిది అని నిర్ధారించిన తరువాతే అమలులోకి తెస్తారు. చాలా రకాల ఇతర వైద్య విధానాలలో ఇప్పటి వరకు అవి ఎంత వరకు ఆరోగ్యానికి మంచివి అని నిర్ధారించుటకు ఎప్పుడు పరిశోధనలు చేయలేదు.

**పరిశోధనలు చాలా ఖర్చుతో కూడిన పని:** ఇతర వైద్య విధానాలను కనిపెట్టే వైద్యులు పరిశోధనకు అయ్యే ఖర్చులను భరించలేరు కనుక అవి చేయ్యరు. గవర్నమెంటు కూడా అల్లోపతి వైద్యంకి సబంధించి చేసే పరిశోధనలకు డబ్బు సహాయం చేస్తుంది ఎందువలన అంటే అవి తప్పనిసరిగా మరియు బాగా పనిచేస్తాయి అన్న నమ్మకం ఉంది. ఇతర రకాల వైద్య విధానాలను పేటెంటు చేసుకొనుట వీలు పడదు. కానీ అలోపతి మందులను పేటెంట్ చేసుకొనవచ్చును మరియు అందువలన చాలా డబ్బు సమకూరుతుంది మరియు ఆ డబ్బు పరిశోధనలు చేయుటకు ఉపయోగిస్తారు.

ఇన్ని అడ్డంకులు ఉన్నప్పటికి ఈ వైద్య విధానాలలో కొన్ని పరిశోధనలు చేశారు. కాని అవి అమెరికాలో చేయనందు వలన అమెరికా సంస్థ వాటిని గుర్తించ లేదు.

**హెచ్.ఐ.వి వైద్యం చేసుకోటంలో వైద్యుడి సహకారం తీసుకొనుట:**

మీ రోగమును నయం చేసుకొనుటకు వైద్యుడుతో పూర్తి సహకారం తీసుకొని మీరు ఉపయోగిచాల్సిన వైద్యం విధానము నిర్ణయించు కోవాలి.

మీ వైద్యుడికి మీరు ఉపయోగించే అన్ని వైద్య పద్ధతుల గురించి వివరించాలి. కొన్ని సందర్భాలలో కొన్ని వైద్య విధానాలను ఏ.ఆర్.టి మందులతో కలిపి ఉపయోగించరాదు. అది ప్రమాదకరమౌతుంది. ఉదాహరణకు కొన్ని మూలికలు ఏ.ఆర్.వి ప్రభావాన్ని తగ్గిస్తాయి.

ఏది ఏమైనా మీరు మీ వైద్యుడు కలిసి మీరు ఉపయోగించ వలసిన పూర్తి వైద్య పద్ధతులను నిర్ణయించుకోవాలి.

**ముగింపు సమాచారం :** హెచ్.ఐ.వి రోగులు రెండు మూడు రకాల వైద్య విధానాలను కలిపి వాడుతుంటారు. కొన్ని సార్లు ఇది ప్రమాదకరంగా మారుతుంది. కొన్ని చాలా జాగ్రత్తలు పరిశీలించి చేసారు మరియు అవి ఉపయోగించవచ్చు.

ఏది ఏమైనా ఇతర పద్ధతులను ఉపయోగించే ముందు వాటి గురించి పూర్తిగా తెలుసుకొనుట మంచిది. మీరు వాడే ఇతర రకాల వైద్యం గురించి మీ వైద్యుడికి తెలియ చేయాలి. మరింత సమాచారం కొరకు

http://vccam.nih.gov/

A Project of New mexico AIDS Education & Training Center.